1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ వెలుగు SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152


ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

Good for Health — Best for Readers — THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 94 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 09 ఏప్రిల్ 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 94 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Thursday 09 April 2026 PAGES : 8 PRICE : 3/-


# రోడ్ల నిర్మాణంతోనే జాతి నిర్మాణం, ఆర్థిక ప్రగతి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 08)

రాష్ట్రంలో కేవలం ప్రయాణ సౌకర్యాల కోసమే కాకుండా, విస్తృతమైన ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పోర్టులను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానించేలా పటిష్ఠమైన కనెక్టివిటీ వ్యవస్థను నిర్మించాలని దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో బుధవారం రహదారులు-భవనాలు, రవాణా, జాతీయ రహదారి ప్రాజెక్టులపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రహదారుల నిర్వహణ, గుంతలు లేని రోడ్లు, ఈవీ బస్సుల వినియోగం, పోర్టు కారిడార్ల అభివృద్ధి వంటి కీలక అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**వివిధ నగరాలకు ఔటర్ కారిడార్లు :** రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన రాజమండ్రి, కాకినాడ, తిరుపతి, కర్నూలు, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ఔటర్ కారిడార్ మోడల్స్‌ను అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. నగరాలకు రింగ్ రోడ్లు నిర్మించడం వల్ల ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం అవుతాయని, ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. పొరుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రధాన నగరాలను ఏపీతో అనుసంధానించేలా రహదారుల నిర్మాణం జరగాలని స్పష్టం చేశారు.

**రహదారుల పటిష్ఠ నిర్వహణపై సీఎం దృష్టి :** రాష్ట్రంలో రహదారుల నిర్వహణ అత్యంత పటిష్టంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 45,433 కిలోమీటర్ల రోడ్లలో, ఏటా 10,238 కిలోమీటర్ల మేర నిరంతర నిర్వహణ చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. రోడ్లపై గుంతలు పడిన వెంటనే మరమ్మతులు చేపడితే సమస్యలు ఉండవని, ఇది నిరంతర ప్రక్రియగా సాగాలని సూచించారు. రోడ్ల నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బీ రహదారుల నిర్వహణకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు నల్లరేగడి నేలలున్న ప్రాంతాల్లో హైబ్రీడ్ మోడల్‌లో బీటీ లేదా వైట్ ట్యాప్ రోడ్లు నిర్మించాలని, కాలువ గట్ల వెంబడి తరచూ దెబ్బతింటున్న 570 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కొత్త సాంకేతికతపై యూనివర్సిటీలతో అధ్యయనం చేయించాలని సూచించారు. ▶మిగతా 2లో

## 'మావిగన్'పై జగన్ మళ్లీ సమర్థింపు.. ఘాటుగా నారా లోకేశ్ కౌంటర్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 08)

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత నేపథ్యంలో 'మావిగన్' అంటూ చేసిన వ్యాఖ్యలను వైకాపా అధినేత వైఎస్ జగన్ మరోసారి సమర్థించుకున్నారు. తాడేపల్లిలో ఆ పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో సీఎం చంద్రబాబుపైనా అనుచిత వ్యాఖ్యలు చేశారు. అయితే, జగన్ కామెంట్లపై ఏపీ మంత్రి నారా లోకేశ్ వ్యంగ్యంగా స్పందించారు. తన సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. జగన్ చెప్పే మావిగన్‌లో మా అంటే మాయ, వి అంటే విధ్వంసం, గన్ అంటే గందరగోళం/గన్ కల్చర్ అంటూ లోకేశ్ మండిపడ్డారు. 'మావిగన్' అంటే ఇదేనా అంటూ కామెంట్ చేశారు. దానికి "సీఎం చంద్రబాబు చర్యలతో చివరకు రాష్ట్రానికి రాజధాని లేకుండా పోతుంది. అధికారంలోకి వచ్చాక ఏబీఎన్ అధినేతను కోర్టుల చుట్టూ తిప్పుతాం. పాదయాత్ర ప్రారంభమయ్యాక వైకాపా శ్రేణులు సీఎం చంద్రబాబుకు సినిమా చూపిస్తారు" అని వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. ▶మిగతా 2లో

## విమర్శలపై స్పందించడంలో ప్రజాస్వామ్య పంథాను అనుసరించాలి: పవన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 08)



రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు ఉంటాయని.. వాటిపై స్పందించడంలో ప్రజాస్వామ్య పంథాను అనుసరించాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఓ మీడియా ఛానల్‌పై దాడి ఘటనపై ఆయన స్పందించారు. గతంలో జగన్ సీఎం హోదాలో పాఠశాల విద్యార్థుల సమక్షంలోనే హద్దులు దాటి, దిగజారుడు మాటలు మాట్లాడారని పవన్ గుర్తు చేశారు. భార్యను కారుతో పోల్చి మాట్లాడిన జగన్ తీరును ప్రజలు మర్చిపోలేదని పేర్కొన్నారు. అలాగే అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు సతీమణిపై వైకాపా ఎమ్మెల్యేలు అసభ్యంగా మాట్లాడితే జగన్ నవ్వుతూ ప్రోత్సహించారని గుర్తు చేశారు. అప్పట్లో జగన్ కార్యాలయాలపై, ఆయన ▶మిగతా 2లో

## అందరి కృషి కారణంగానే విద్యుత్ శాఖకు మంచి పేరు: మంత్రి గొట్టిపాటి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 08)

రైతులకు ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సీఎం ఆదేశించారని గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గుణదల విద్యుత్ సౌధలో ఏపీ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ నూతన కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. "అందరి కృషి కారణంగానే విద్యుత్ శాఖకు మంచి పేరు వచ్చింది. ఛార్జీలు పెంచకూడదు.. సరఫరాలో అంతరాయం ఉండొద్దని సీఎం ఆదేశించారు. చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం. విపత్తుల సమయాల్లో విద్యుత్ శాఖ అధికారుల పని తీరు అభినందనీయం" అని మంత్రి అన్నారు.

## ఇరాన్‌లో పాలన మారింది... ఇక కలిసి పనిచేస్తాం: ట్రంప్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 08)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో అత్యంత ఫలవంతమైన రీతిలో పాలన మార్పు జరిగిందని, ఆ దేశంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన 'ట్రూత్ సోషల్' వేదికగా ఆయన ఈ మేరకు ఒక పోస్ట్ చేశారు.

ఇరాన్ ఇకపై యురేనియం శుద్ధి చేయదని ట్రంప్ తన పోస్టులో స్పష్టం చేశారు. భూమిలో లోతుగా పాతిపెట్టిన అణు ధూళిని తవ్వి తొలగించేందుకు ఇరాన్‌కు అమెరికా సహాయం చేస్తుందని తెలిపారు. ఇరాన్ ప్రస్తుతం అత్యంత కచ్చితమైన శాటిలైట్ నిఘాలో ఉందని, దాడి జరిగిన నాటి నుంచి అక్కడ ఏదీ మార్పు చెందలేదని పేర్కొన్నారు. తమ స్పేస్ ఫోర్స్ ▶మిగతా 2లో

## అవసరమైత్త స్లీపర్ బస్సుల రద్దు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 08)

ప్రజల ప్రాణాలను బలిగొంటున్న స్లీపర్ బస్సులను అవసరమైతే భవిష్యత్తులో రద్దుచేస్తామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే దీనిపై కేంద్రాన్ని సంప్రదించామని పేర్కొన్నారు. 'ప్రయాణించే రెండు ప్రాంతాల మధ్య దూరాన్ని లెక్కించి బస్సు గమ్యస్థానం చేరాల్సిన సమయాన్ని నిర్దేశిస్తాం. అంతకంటే ముందే వెళ్తే బస్సును సిటీలోకి అనుమతించబోం. 300 కి.మీ., అంతకంటే ఎక్కువ దూరం ప్రయాణించే ప్రైవేటు బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లు ఉండాల్సిందే. రాత్రిపూట డ్రైవర్ నిద్రపోయేందుకు ఒక సీటు కేటాయించాలి. ఈ విషయాలను ప్రైవేటు బస్సు యాజమాన్యాలకు స్పష్టం చేశాం' అని మంత్రి వెల్లడించారు. బస్సు ప్రమాదాల నియంత్రణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం మంగళవారం సచివాలయంలో భేటీ అయింది. హోంమంత్రి అనిత, రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ▶మిగతా 2లో

## అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై మంత్రి నారాయణ సమీక్ష




రాజధాని అమరావతిలో ప్రజాప్రతినిధులు, అఖిల భారత సర్వీసు అధికారులు, ఉద్యోగుల నివాస సముదాయాల పనుల పురోగతిపై పురపాలకశాఖ మంత్రి నారాయణ సమీక్ష చేపట్టారు. అమరావతి గ్రోత్ ఇన్‌ఫ్రా కార్పోరేషన్ ఎండీ శ్రీనివాస్, సీఆర్డీఏ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఏప్రిల్ నెలాఖరుకు ▶మిగతా 2లో

## రేపు వేమూరు నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటన...

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 08)

ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా ఆయన రైతన్నలకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను అందజేయనున్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన భూముల రీ సర్వే ప్రక్రియ అనేక తప్పులతో గందరగోళంగా మారిందన్న నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం ఆ తప్పులను సరిదిద్దే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టింది. ఈ క్రమంలోనే రైతులకు ఎలాంటి అపోహలు, ఆందోళనలు లేకుండా స్పష్టమైన హక్కు పత్రాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.గత ప్రభుత్వ హయాంలో పొలాల హద్దు రాళ్లపై, రైతులకు ఇచ్చే పట్టాదారు పాసు పుస్తకాలపై నాటి ముఖ్యమంత్రి ఫొటోలు ముద్రించడంపై విమర్శలు వెల్లువెత్తాయి. వీటన్నింటినీ ప్రక్షాళన చేస్తున్న కూటమి ప్రభుత్వం, రాజముద్రతో కూడిన కొత్త పాసు పుస్తకాలను రైతులకు అందిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 16,816 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాల్సి ఉండగా, ఇప్పటివరకు 6,976 గ్రామాల్లో ఈ ప్రక్రియ పూర్తయింది. ఈ ఏడాది చివరికల్లా మిగిలిన గ్రామాల్లోనూ సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందులో ▶మిగతా 2లో



## నీరు ఎక్కడుంటే అక్కడే అభివృద్ధి

### జల సంరక్షణకు కట్టుబడి సాగుదాం

### ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు కృషి చేద్దాం

### ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 08)



'నీరు ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి ఉంటుంది. ప్రజల జీవన స్థితిగతులు మెరుగవడానికి గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార వంటి నదులే ఆధారం. నీటి వనరులను కాపాడుకోవాల్సిన పెద్ద సవాల్ మన ముందు ఉంది. క్రమంగా తగ్గుతున్న భూగర్భ జలాలను కాపాడుకోవాలి. దీనిపై ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలి' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు 'గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వం'పై కృష్ణా జిల్లా కానూరులో నిర్వహించిన ఒక రోజు కార్యశాలను ఆయన ప్రారంభించి, ప్రసంగించారు.

ఏజెన్సీలో వాటర్ షెడ్లు పునరుద్ధరిస్తాం. 'ఏజెన్సీ, గిరి శిఖర ప్రాంతాల్లో వేసవిలో నీటి సమస్య తీర్చేందుకు వాటర్ షెడ్లు పునరుద్ధరించే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ▶మిగతా 2లో

# నీరు ఎక్కడుంటే అక్కడే అభివృద్ధి

మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని నీటి కొరత తీర్చేందుకు, సంరక్షణ చర్యలకు యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నాం.ఇందులో ప్రజాభాగస్వామ్యం అవసరం. 'జలమే జీవం..జీవమే జల సంరక్షణకు మూలం' అన్న చైతన్యం అందరిలో రావాలి. ప్రజలు ఇళ్లలో వాడే నీటిని తిరిగి భూమిలోకి పంపే చర్యల నుంచి వాగులు, వంకలు, నదుల ద్వారా వృథాగా సముద్రంలోకి వెళ్లే నీటిని కాపాడుకునే చైతన్యం కలగాలి.

'నీటిని కాపాడుకోకుంటే భవిష్యత్తు తరాలకు అన్యాయం చేసినట్లే. ప్రతి ఇంటికీ నీరు అందించాలన్న ఆశయానికి చాలా అవరోధాలు ఉన్నాయి. ప్రధానంగా ఉపరితల నీటి లభ్యత లేకపోవడం, భూగర్భ జలాలు అడుగంటిపోవడం వంటి సమస్యలున్నాయి. ఉన్న నీరు సైతం కలుషితమవుతోంది' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.నీటి పునర్వినియోగం ప్రధానం 'రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన '100 రోజుల నీటి వినియోగ డ్రైవ్' ఏప్రిల్6 నుంచి జులై 14 వరకు జరుగుతుంది. ఇందులో భూగర్భ జలాల పెంపుదల, నీటి వృథాను అడ్డుకోవడం, నీటిని పునర్వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన తీసుకురావడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం తదితర చర్యలు తీసుకుంటాం. జీవితాన్ని ప్రకృతిని సమతుల్యం చేసుకుంటేనే భవిష్యత్తు'. 'ప్రతి కుటుంబానికి తాగునీరు అందించాలన్న ఆశయంతో ప్రధాని మోదీ తీసుకొచ్చిన జల్ జీవన్ మిషన్ ఆశయాన్ని ముందుకు తీసుకువెళతాం. సీఎం చంద్రబాబునాయుడు మార్గ నిర్దేశంలో నీటి పొదుపు చర్యలు తీసుకుంటాం' అని పవన్ కల్యాణ్ తెలిపారు.కార్యశాలలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డా.పి కృష్ణయ్య, ఏపీ ఎస్ఐఆర్డీ కమిషనర్ ముత్యాలరాజు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణంతోనే జాతి నిర్మాణం, ఆర్థిక ప్రగతి

**గోదావరి పుష్కరాలకు ప్రత్యేక కార్యాచరణ**

రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యంగా గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 471 గ్రామాల్లో రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. గ్రేటర్ రాజమహేంద్రవరం పరిధిలో చేపట్టే రహదారుల అభివృద్ధి పనులు రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షించారు.

ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పుష్కరాల కోసం రూ.400 కోట్ల 'సాస్కి' నిధులతో 531 కిలోమీటర్ల పొడవైన రహదారులను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. కుంభమేళా తరహాలో పుష్కరాలకు నిధులు కేటాయించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని అధికారులకు సూచించారు.

**పోర్టుల అనుసంధానమే లక్ష్యం**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పోర్టులు గుండెకాయ వంటివని, వాటిని కలుపుతూ జాతీయ రహదారుల నిర్మాణం జరగాలని చంద్రబాబు అన్నారు. పశ్చిమ భారతంలో గుజరాత్ మోడల్ తరహాలో, తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్‌ను పోర్టుల హబ్‌గా తీర్చిదిద్దాలని చెప్పారు. ఈస్ట్-వెస్ట్ కారిడార్ల నిర్మాణంతో లాజిస్టిక్స్ వ్యయాన్ని గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. మూలపేట, విశాఖ, గంగవరం, కాకినాడ,

## మొదటి పేజీ తరువాయి

మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులను అనుసంధానిస్తూ, పొరుగు రాష్ట్రాల సరిహద్దుల వరకు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా నిర్మించాలని చెప్పారు. దీనికి అవసరమైన ఆర్థిక వనరులను 'ఏపీ లింక్' ద్వారా సమకూర్చుకోవాలని సూచించారు.

**ఆర్థిక ప్రగతికి జాతీయ రహదారుల కీలకం**

"జాతీయ రహదారుల నిర్మాణంతోనే జాతి నిర్మాణం జరుగుతుంది" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రహదారుల నిర్మాణం ద్వారా సమీప ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలన్నారు. పారిశ్రామిక, ఉద్యాన ఉత్పత్తులకు కేంద్రంగా మారుతున్న ఏపీ నుంచి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు సరుకు రవాణా సులభతరం కావాలని చెప్పారు.

ఖరగ్ పూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్-శ్రీశైలం-డోర్నాల, కల్వకుర్తి-నంద్యాల వంటి జాతీయ రహదారులతో కనెక్టివిటీ మరింత పెరుగుతుందని తెలిపారు. రాబోయే రెండేళ్లలో 1335 కిలోమీటర్ల జాతీయ రహదారులు అందుబాటులోకి వస్తాయని, ఈ ఏడాదిలోనే రూ.24,502 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు.

**తక్కువ వ్యయంతో ఈవీ బస్సులు**

ప్రజా రవాణాను అతి తక్కువ వ్యయంతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, దీనికి ఎలక్ట్రిక్ బస్సుల వినియోగమే సరైన మార్గమని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం కిలోమీటరుకు రూ.72గా ఉన్న ఈవీ బస్సు నిర్వహణ వ్యయాన్ని తగ్గించేందుకు వివిధ మోడళ్లను అధ్యయనం చేయాలని సూచించారు. ఛార్జింగ్ స్టేషన్లు, బ్యాటరీ స్టాండర్డైజేషన్ వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. అన్ని కేటగిరీల్లోనూ ఏసీ ఈవీ బస్సులనే నడపాలని, ప్రజల్లో ఈ-సైకిళ్ల వినియోగాన్ని ప్రోత్సహించి దానిని ఒక మాస్ ట్రాన్స్‌పోర్ట్‌గా మార్చాలని సీఎం స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం, జాతీయ రహదారుల సంస్థ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రేపు వేమూరు నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటన...

భాగంగా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 5,717 గ్రామాల్లో సుమారు 22.79 లక్షల పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేసింది.భవిష్యత్తులో భూ రికార్డుల తారుమారుకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా భూ రికార్డుల భద్రత కోసం అత్యంత అధునాతనమైన బ్లాక్‌చైన్ టెక్నాలజీని వినియోగంలోకి తీసుకురానుంది. ఈ విధానం అమలైతే రికార్డులను ట్యాంపర్ చేయడం దాదాపు అసాధ్యం. గురువారం జరిగే కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లాలోని 8 మండలాల పరిధిలో 3,658, ప్రత్యేకంగా వేమూరు నియోజకవర్గంలో 1,795 పాసు పుస్తకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పంపిణీ చేయనున్నారు.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు**

ఉదయం 10:50 గంటలకు భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామానికి చేరుకుంటారు. 11 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1:35 గంటలకు వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి, రైతులతో ముఖాముఖిగా మాట్లాడతారు. మధ్యాహ్నం 2:10 గంటలకు టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. పర్యటన ముగించుకుని సాయంత్రం 4:05 గంటలకు తిరిగి అమరావతికి బయలుదేరుతారు.

# విమర్శలపై స్పందించడంలో ప్రజాస్వామ్య పంథాను అనుసరించాలి: పవన్

సంస్థలపైగానీ జనసేన అభిమానులెవరూ దాడి చేయలేదన్నారు. ఎదుటివారు దిగజారి మాట్లాడినా, మనం వారి స్థాయికి దిగజారవద్దని.. ప్రజాస్వామ్య రీతిలోనే స్పందించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైకాపా నేతలు ఈ రోజుకీ దిగజారి, అభ్యంతరకర భాషలోనే మాట్లాడుతున్నారని విమర్శించారు.

# ఇరాన్‌లో పాలన మారింది... ఇక కలిసి పనిచేస్తాం: ట్రంప్

ఉపగ్రహాలు ఇరాన్ పై ఓ కన్నేసి ఉంచాయని వివరించారు.

ఇరాన్‌తో టారిఫ్‌లు, ఆంక్షల ఉపశమనంపై తాము చర్చలు జరుపుతామని కూడా ట్రంప్ వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఉన్న 15 డిమాండ్లలో చాలా వాటికి ఇప్పటికే అంగీకారం కుదిరిందని ఆయన తన పోస్టులో వివరించారు.

## అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై మంత్రి నారాయణ సమీక్ష

పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. ప్రస్తుతం పనుల పురోగతి, పెండింగ్‌లో ఉన్న వాటి గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

# అవసరమైత్తే స్లీపర్ బస్సుల రద్దు

అనంతరం రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. 'ప్రభుత్వ అంతిమ లక్ష్యం ప్రమాదాల నివారణ. అందుకు ఎలాంటి చర్యలు తీసుకునేందుకైనా వెనుకాడబోం. రహదారుల వెంబడి స్పీడ్ గన్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే రూ.40 కోట్లు మంజూరుచేసింది. డ్రైవర్‌ను, ఎదురుగా వచ్చే వాహన కదలికల్ని అంచనా వేసేలా ప్రతి బస్సులో రెండు కెమెరాలు ఏర్పాటుచేయాలని ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలను ఆదేశించాం' అని వివరించారు. 'కర్నూలు, మారేడుమిల్లి, మార్కాపురం బస్సు ప్రమాదాలకు మానవ తప్పిదమే కారణమని తేలింది. మార్కాపురం ఘటన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 16 చెక్‌పోస్టుల్ని ఏర్పాటుచేశాం. గత 10 రోజుల్లోనే 10వేల సార్లు వాహనాల్ని తనిఖీ చేశాం. చట్టాన్ని అడ్డుపెట్టుకుని దుశ్చర్యలకు పాల్పడేవారిపై ఉక్కుపాదం మోపుతాం' అని స్పష్టం చేశారు.

పన్ను తగ్గిస్తాం.'ఫైర్ సేఫ్టీ విషయంలో రాజీ పడం. అన్నీ నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే బస్సును రోడ్డెక్కనిస్తాం. మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కంటే ఏపీలో ట్రావెల్స్ బస్సులపై వసూలు చేసే పన్ను తక్కువగా ఉండేలా చర్యలు తీసుకుంటాం. కర్నూలు ఘటన తర్వాత 50 బస్సుల్ని సీజ్ చేశాం. కానీ ఆ యాజమాన్యాలు కోర్టుకు వెళ్లి తిరిగి అనుమతి తెచ్చుకున్నాయి. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేస్తాం' అని స్పష్టం చేశారు.

# భగత్ సింగ్, బటు కేశ్వర్ దత్తుల త్యాగాల స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్‌లు చేసేంత వరకు పోరాడుదాం





## ఐయఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ మోహన్

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 8)**

మండల కేంద్రంలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. కార్మిక వ్యతిరేక ట్రేడ్ బిల్లును ప్రవేశపెడుతున్న చెవిటి బ్రిటీష్ ప్రభుత్వానికి వినిపించేలా పార్లమెంటు సెంట్రల్ అసెంబ్లీలో అమరవీరులు భగత్సింగ్ బట్కేసర్ దత్తులు పొగ బాంబు విసిరి నిరసన చేపట్టి 97 సంవత్సరాలు అయిన సందర్భంగా నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని చేస్తున్న పోరాటాన్ని కొనసాగించడానికి 2026 ఏప్రిల్ 8వ తేదీన ప్రతిజ్ఞ దినంగా పాటించాలని ఐయఫ్‌టియు కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు ఉలవపాడు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఐయఫ్‌టియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది, ఈ సందర్భంగా కామ్రేడ్ ఆర్,మోహన్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా సాగిన త్యాగపూరిత, వీరోచిత స్వాతంత్ర పోరాటంలో ఆనాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు 1929 ఏప్రిల్ 8వ తేదీ బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వాణిజ్య వివాదాలు బిల్లు (ట్రేడ్ డిస్ప్యూటీ బిల్లు), ప్రజాభద్రత బిల్లు (పబ్లిక్ సేఫ్టీ బిల్లు)లకు వ్యతిరేకంగా భగత్ సింగ్, బటు కేశ్వర్ దత్‌లు కేంద్ర శాసనసభలో పొగ బాంబులు విసిరి కరపత్రాలు పంపిణీ చేసి స్వచ్ఛందంగా పోలీసులకు లొంగిపోయారని, నేడు ఫాసిస్టు స్వదేశీ పాలకులు కార్మిక వర్గం బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను రద్దు చేస్తూ కార్పొరేట్లకు బానిసలుగా చేస్తున్నారని, కార్మిక వర్గం భగత్ సింగ్, బటకేశ్వర్ దత్‌ల త్యాగాల స్ఫూర్తితో కార్మికులను కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేసేంత వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐయఫ్‌టియు మండల నాయకులు రవి, సిహెచ్ వేణు, సిహెచ్ హరి, అఖిల భారత రైతుకూలీ సంఘం నాయకులు ఆర్ ఆశీర్వాదం, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నంపల్లి పాఠశాల సమస్యను లోకేష్ దృష్టికి తీసుకెళ్లిన టీడీపీ నేత జీవీ సుబ్బారెడ్డి



**(షణ్ముఖ వెలుగు, గోపవరం, ఏప్రిల్ 8)**

బద్వేల్ మున్సిపాలిటీకి చెందిన టీడీపీ నేత జీవీ సుబ్బారెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాల సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జీవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాల భవనం తొలగించబడిందని తెలిపారు. దానికి పరిహారంగా సుమారు రూ.24 లక్షలు మంజూరు అయినప్పటికీ, కొత్త పాఠశాల నిర్మాణం మాత్రం ఇప్పటివరకు ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ నిర్మాణం కోసం సుమారు 50 సెంట్ల స్థలం సేకరించబడినప్పటికీ, అధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు లేకపోవడం వల్ల పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రస్తుతం పాఠశాల లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తాత్కాలికంగా ఇతర ప్రదేశాల్లో చదువులు కొనసాగించాల్సి వస్తోందని వివరించారు. దీనివల్ల విద్యార్థుల హాజరు తగ్గడం, విద్యలో అంతరాయం కలగడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని, అలాగే ఉపాధ్యాయులకు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. కొత్త పాఠశాల నిర్మాణానికి సుమారు రూ.1 కోటి నిధులు అవసరమని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తక్షణ చర్యలు తీసుకోవాలని జీవీ సుబ్బారెడ్డి మంత్రి లోకేష్‌ను కోరారు. దీనిపై స్పందించిన నారా లోకేష్, పాఠశాల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పిల్లలు పడుతున్న ఇబ్బందులను తన దృష్టికి తీసుకువచ్చినందుకు జీవీ సుబ్బారెడ్డిని లోకేష్ అభినందించినట్లు సమాచారం. అలాగే బద్వేల్ ప్రాంతంలోని రాజకీయ పరిస్థితులపై కూడా తనకు పూర్తి అవగాహన ఉందని, త్వరలోనే సముచిత నిర్ణయం తీసుకుంటామని లోకేష్ పేర్కొన్నట్లు జీవీ సుబ్బారెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు కూడా కొత్త పాఠశాల నిర్మాణం త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఛార్జీలు పెంచకుండా

# నాణ్యమైన విద్యుత్ అందించాలన్నదే సీఎం లక్ష్యం



**రైతులకూ ఇబ్బందులు లేని విద్యుత్ సరఫరానే ధ్యేయం**

**ఉద్యోగుల కృషిలోతనే విద్యుత్ శాఖకు మంచి పేరు**

**సూర్యఘర్ వంటి పథకాల అమలులో సిబ్బంది పనితీరు భేష్**

**95 శాతం సంతృప్త స్థాయిలు ఉండేలా ఉద్యోగుల సేవలుండాలి**

**సీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి గొట్టిపాటి**

**(షణ్ముఖ వెలుగు, విజయవాడు, ఏప్రిల్ 8)**

ప్రజలపై అదనపు భారం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. విజయవాడలోని గుణదలలో రూ.35 కోట్లకు పైగా వెచ్చించి నిర్మించిన ఏపీసీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయాన్ని మంత్రి గొట్టిపాటి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు... రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరాకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల కృషితో, పనితీరు కారణంగా విద్యుత్ శాఖకు మంచి పేరు వచ్చిందని మంత్రి గొట్టిపాటి ప్రశంసించారు. అంతరాయాలు, లో ఓల్టేజ్ సమస్యలు లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించే దిశగా విద్యుత్ శాఖ పని చేస్తోందని అన్నారు. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలులో కూడా సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలకు విద్యుత్ శాఖపై నమ్మకం పెరుగుతోందని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. 95 శాతం ప్రజల సంతృప్త స్థాయిని అందుకునేలా సిబ్బంది మరింత సమర్థవంతంగా పని చేయాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు.

**కూటమి ప్రభుత్వంలో రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి.....**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల రెండు నెలల కాలంలోనే ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జెన్కో రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తిని సాధించిందని మంత్రి గొట్టిపాటి ప్రశంసించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను అధిగమించేందుకు, పవర్ లాసెస్ ను తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా విద్యుత్ ఉత్పత్తి చేపడుతున్నామని పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెరగడంతో బయట నుంచి కొనుగోలు చేసే విద్యుత్ ను కూడా తగ్గించినట్లు తెలిపారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం రాష్ట్ర వ్యాప్తంగా సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. మరో వైపు అన్నదాతకు కూడా పీఎం కుసుమ్ ద్వారా పగటి పూటే 9 గంటల నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ ను త్వరలోనే అందిస్తామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. కుసుమ్ పథకానికి సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, పనులు కూడా ప్రారంభమవుతాయని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా విద్యుత్ ఉత్పత్తిని మరింత పెంచేలా అనేక చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. సోలార్, విండ్, పీఎస్పీ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టులకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 10 చోట్ల టెండర్లు ఇప్పటికే పిలిచామని చెప్పారు.

**ప్రకృతి వైపరీత్యాలలోనూ ప్రత్యేక సేవలు....**

విద్యుత్ శాఖ సిబ్బంది ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ ప్రత్యేక సేవలు అందించారని మంత్రి గొట్టిపాటి అభినందించారు. విజయవాడ వరదల సమయంలోనూ, విశాఖ తుఫానుల సమయంలోనూ పగలూ, రాత్రి అనే తేడా లేకుండా ప్రజలకు విద్యుత్ సేవలు అందించడంలో ఎంతో కష్టపడ్డారన్నారు. ముఖ్యంగా తుపాను సమయంలో ఎస్పీడీసీఎల్ నుంచి కూడా సుమారు 2 వేల మంది సిబ్బంది తమ కుటుంబాలను వదిలి మరీ.. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సేవలందించిన విషయాన్ని గుర్తు చేశారు. గంటల వ్యవధిలోనే 20 వేల విద్యుత్ స్థంబాలను మార్చి తుపాను తీరం దాటిన కేవలం 24 గంటల్లోనే విద్యుత్ ను పునరుద్ధరించిన ఘనత విద్యుత్ శాఖదే అని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఈ విధంగా కష్టపడే సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే తాము ముందుండి పని చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. అదే విధంగా సీఎం చంద్రబాబు ఆశయ సాధన కోసం సిబ్బంది అందరూ మరింత కష్టపడి విధులు నిర్వహించి విద్యుత్ శాఖకు మంచి పేరు తీసుకు రావాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఇంధన శాఖ స్పెషల్ సీఎం కే. విజయానంద్, ట్రాన్స్ కో జేఎండీ సూర్య సాయి ప్రవీణ్ చంద్, సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు, ఇంజనీర్లు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పునరావాస కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టండి

**జిల్లా కలెక్టర్ విజయ సునీత**





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 8)**

వెలుగొండ ప్రాజెక్టు పునరావాస కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె కలెక్టరేట్ దగ్గర ఉన్న సుంకేసుల పునరావాస కాలనీ, అదే విధంగా ఇడుపూరు, దేవరాజు గట్టు పునరావాస కాలనీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కింద కేటాయించిన మొత్తం పునరావాస కేంద్రాలు, ప్రస్తుతం వాటి పరిస్థితుల పై వెలుగొండ ప్రాజెక్టు అధికారులు (తరువాయి 4లో...)

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 8)**

మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్ ఎం విజయ సునీత ను బుధవారం తన ఛాంబర్‌లో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా అభివృద్ధి పై కలెక్టర్‌తో కాసేపు చర్చించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో వైయస్సార్ సిపి రాష్ట్ర సెక్రటరీ, కొండేపి వైయస్సార్ సిపి నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ షంషీర్ అలీ బేగ్, మార్కాపురం మాజీ పురపాలక సంఘ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళి కృష్ణ, వైయ స్సార్ సిపి మార్కాపురం పట్టణ అధ్యక్షులు షేక్ సలీం, పలువురు నాయకులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)





## పేదల వైద్యం, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

4

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**కొండపి సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న మరమ్మత్తు పనులు పరిశీలించిన మంత్రి స్వామి**

## వైభవంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 8)**

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇప్పటివరకు రాత్రి ఉత్సవాలు నిర్వహించగా నిన్న నుంచి పగటి ఉత్సవాలు మొదలయ్యాయి. (తరువాయి 4లో...)

# జిల్లా కలెక్టర్ ఎం విజయ్ సునీతకు వినతి పత్రం అందజేసిన ఆలేటి నాగయ్య



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 8)

రాష్ట్ర వర్క్ చార్జ్ వైస్ ప్రెసిడెంట్ ఆలేటి నాగయ్య, డివిజన్ ఆర్అండ్‌బి ఎం వెంకటసుబ్బయ్య, ఆగంటి అబ్రహం, కొంతమంది ఉద్యోగులు వారి సమస్యలను జిల్లా కలెక్టర్ విజయ్ సునీతకు బుధవారం వివరించారు. ఉద్యోగుల కింద స్థలాలు కేటాయించాలని కలెక్టర్‌ని అసోసియేషన్ ఆధ్వర్యంలో లిఖితపూర్వకంగా తెలియజేశారు. సానుకూలంగా స్పందించి కలెక్టర్ తాగు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. జిల్లా ఉద్యోగులు కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పన్న చార్యులు చెన్నకేశవ స్వామి రాజ్యలక్ష్మి అమ్మవార్ల మూలవిరాట్లను విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్నున్ని బ్రహ్మోత్సవాలు తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారు. చెన్నయ్య వాహనాలు పగలు నిర్వహిస్తున్నారు. బుధవారం నాడు స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా చెన్నయ్య మురళీకృష్ణ అలంకారంలో చెన్నకేశవుడు పొన్ను వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. నేడు హనుమంతు వాహనం, గరుడ మోహిని గజవాహనం 11 రథోత్సవం నిర్వహించుచున్నారు. బ్రహ్మోత్సవ సేవా సంఘం అధ్యక్షులు య కాశి విశ్వనాథం, ఈవో గోలమర్రి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు పరవేక్షిస్తున్నారు.







# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు



# పునరావాస కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టండి



అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టరేట్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో జంగిల్ క్లియరెన్స్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మిగిలిపోయిన సిసి రోడ్లు గుర్తించి పనులు పూర్తి చేయాలన్నారు. పరిహారం విషయంలోకూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను బట్టి వెంటనే వారికి అందజేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వెలుగొండ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి, మార్కాపురం, కంభం ఎస్‌డిసిలు సత్యనారాయణ, వెంకట శివరామిరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాలలో ఎస్ఎస్ఎన్ విద్యార్థుల సత్తా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 8)

ఆంధ్రకేసరి యూనివర్సిటీ డిగ్రీ రెండవ సంవత్సరం మూడవ సెమిస్టర్ ఫలితాలు ఇటీవల ప్రకటించగా అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులను అభినందిస్తూ డిగ్రీ కళాశాలలో అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ ఫలితాలలో కళాశాలకు చెందిన టి సృజనాతార, టి సమతలు ఆంధ్రకేసరి యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించడం ఒక విశేషం. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు. ఈ అభినందన సభలో కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ వై సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి విశిష్ట ఫలితాలు సాధించడం గర్వకారణమన్నారు. ఇప్పటికే ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో 11 సార్లు ఉత్తమ కాలేజీ అవార్డ్ సాధించిందని భవిష్యత్ లో కూడా ఇలానే మరిన్ని విజయాలు సాధించాలని ఆకాక్షించారు. అలాగే ఈ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, ర్యాంకులు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులకు కళాశాల చైర్మన్ యల్లటూరి రామకృష్ణ రెడ్డి గారు హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది కూడా విద్యార్థుల కృషీ నీ ప్రశంసిస్తూ వారి విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందచేసి సన్మానించారు. కళాశాల విద్యార్థులు సిబ్బంది పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖరరెడ్డి, అధ్యాపకులు ఆర్ జోసెఫ్, వై పూర్ణచంద్రరావు, టి రాజేంద్రబాబు, కె చిరంజీవి, బి శ్యామల, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.





# పేదల వైద్యం, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

(షణ్ముఖ వెలుగు, కొండపి, ఏప్రిల్ 8)

పేదల వైద్యం, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. కొండపి సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న మరమ్మత్తు పనులు, ప్రహరీ గోడ నిర్మాణ పనులు బుధవారం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని అధికారులకు సూచించారు, త్వరగా పనులు పూర్తిచేసి వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పేదల వైద్యం, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. వైసీపీ హయాంలో ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసారని విమర్శించారు. నేడు పేద ప్రజలకు అన్ని విధాలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటున్నారని మంత్రి స్వామి తెలిపారు.



# రూ.28 కోట్లతో నిర్మించనున్న జెట్టీకి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

పెద్దఎత్తున తరలివచ్చి కృతజ్ఞతలు తెలిపిన మత్స్యకార కుటుంబాలు
జెట్టీ నిర్మాణంతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు
జెట్టీ పై ఎన్నికలకు ముందు మాట ఇచ్చా
ఇప్పుడు నిలబెట్టుకుంటున్నా
రామాయపట్నం పోర్టు నిర్వాసితులందరికీ
కూటమి ప్రభుత్వంలో న్యాయం జరిగింది
జగన్ పాలనలో పునరావాస కాలనీల గురించి పట్టించుకోలేదు
వైసీపీ నేతలవి దిగజారుడు మాటలు
మరోసారి కర్రుకాల్చి వాతలు పెట్టాల్సిందే
మూడేళ్లలో పారిశ్రామిక అభివృద్ధిని మీ కళ్ళతోనే చూస్తారు
కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు









**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 8)**

రామాయపట్నం పోర్టు భూనిర్వాసితులకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా, గుడ్లూరు మండలం సాలిపేట పంచాయతీ మూర్తింపేట గ్రామం వద్ద 4.69 ఎకరాల్లో 28 కోట్ల అంచనాతో ఏర్పాటుకానున్న జెట్టి నిర్మాణానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం శంకుస్థాపన చేశారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, మొదటి ఇటుకను పేర్చి, జెట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ నిర్మాణంతో మత్స్యకారుల పడవల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుంది. ఈ నిధులతో 328 అడుగుల పొడవు, 16 వెడల్పున జెట్టి నిర్మాణంతో పాటు, నిర్వహణ కోసం కార్యాలయాలు, మత్స్యకారుల సౌకర్యాలకు భవనాలు, చేపల ప్లాట్ ఫారం, ఇంకా అనేక మౌలిక వసతులు ఏర్పాటవుతాయి. వచ్చేఏడాది ఏప్రిల్ చివరికల్లా జెట్టి అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు జెట్టి నిర్మాణానికి హామీ ఇచ్చామని, శంకుస్థాపనతో మాట నిలబెట్టుకుంటున్నట్లు చెప్పారు. ఈ నిర్మాణం పూర్తయితే మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. భూ నిర్వాసితులకు న్యాయమైన నష్ట పరిహారం అందించడం జరిగిందన్నారు. వైసీపీ పాలనలో.. పునరావాస కాలనీలో వసతులను మధ్యలో వదిలేశారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో రెండు గ్రామాల్లో అసంపూర్తి పనులన్నీ పూర్తి చేసామన్నారు. కర్లపాలెం లేఅవుట్ విషయంలో కోర్టు కేసులు ఉన్నప్పటికీ, వారిని కలెక్టర్ వద్ద కూర్చోబెట్టి, మాట్లాడి ఒప్పించి ఆ సమస్యను కూడా పరిష్కరించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు సంబంధిత మంత్రులు, మారి టైం బోర్డు అధికారులను అనేకసార్లు కలిసి మత్స్యకారులకు న్యాయం చేసామని చెప్పుకొచ్చారు. మత్స్యకారులు కోరిక మేరకు, మరొకసారి వారిని కలిసి, జెట్టి నిర్మాణాన్ని పొడిగించేందుకు కృషి చేస్తానన్నారు. వైసిపి పరిపాలనలో మత్స్యకారులకు సబ్సిడీపై డీజిల్ అందించలేదని, బోట్లు ఇవ్వలేదని, పైగా 117 జీవోతో భూములు లాక్కునేందుకు ప్రయత్నించారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే జీవో రద్దు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తమిళనాడు స్పీడ్ బోట్ల కారణంగా స్థానిక మత్స్యకారుల ఉపాధి దెబ్బతింటుందని, తీరప్రాంత ఎమ్మెల్యేలందరూ ఈ నెల 9వ తేదీన సమావేశమై దానిపై నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రామాయపట్నం పోర్టుతో పాటు బిపిసిఎల్, ఇండోసోల్, అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నందున... యువతకు శిక్షణ ఇచ్చేందుకు కర్లపాలెం వద్ద త్వరలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం కాబోతున్నట్లు నాగేశ్వరరావు చెప్పారు. వైసీపీ నేతలు ఇంకా విధ్వంసం వైపు ప్రయాణిస్తున్నారని, వారి తీరులో మార్పు కనపడడం లేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు. ఒకవైపు ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం వేగంగా జరుగుతుంటే, మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి పాడటం విడ్డూరంగా ఉందన్నారు. వాస్తవాలను విడమరిచి చెప్పిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆఫీస్ పై వైసీపీ రౌడీలు దాడికి ప్రయత్నించడాన్ని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. అనంతరం కర్లపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీకి వెళ్లిన ఎమ్మెల్యే రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కాలనీలో జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరాం, మండల తహసిల్దార్ బాలకిషోర్, మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, సాలిపేట గ్రామ టిడిపి అధ్యక్షులు వేముల స్వామి, పార్టీ నాయకులు ఆవుల శీను, కర్లపాలెం మాజీ సర్పంచ్ చేపల రమణయ్య, అట్ల కోటయ్య, గొల్లప్రోలు హరిప్రసాద్, పొట్టేళ్ల మురళి, పోలుగంగు కృష్ణ, గద్దగుంట శ్రీను, అవనిగడ్డ కృష్ణ, యనమల రామారావు, కొండబాబు, సుధాకర్, పలువురు కాపునేతలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు నిత్య ప్రజా సేవకులే వినుకొండ మార్కెట్ యార్డు ఛైర్మన్

## మీసాల మురళీ కృష్ణ యాదవ్

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 8)**

సర్పంచుల పదవీకాలం మాత్రమే ముగిసిందని ప్రజా ప్రతినిధులుగా వారు నిత్యం ప్రజా సేవకులేనని వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీ కృష్ణ యాదవ్ అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యార్డు చైర్మన్ మీసాల మురళీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ పదవీకాలం అయిపోయినప్పటికీ సర్పంచులకు గౌరవం ఎప్పటికీ తగ్గదని, మాజీ అనే పదం చేరి మాజీ సర్పంచులుగా వారి గౌరవం మరింత పెంపొందుతుందన్నారు. ప్రజా సేవ చేసే అవకాశం ప్రజాప్రతినిధులకు లభించే గొప్ప అదృష్టం అన్నారు. ప్రజాసేవలో తృప్తి ఉంటుందని, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు చేస్తున్న ప్రజాసేవ అందరికీ ఆదర్శం అన్నారు. వినుకొండ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు చీఫ్ విప్ జీవి ఆంజనేయులు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రైతులు ఉద్యాన పంటలు సాగు చేసేందుకు రైతుల ఆదాయాన్ని పెంపొందించి ఆర్థిక ప్రగతి దిశగా రైతులు పయనించేందుకు జీవి ఆంజనేయులు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. మండల అభివృద్ధికి ఎంపీటీసీలు జడ్పీటీసీలు పంచాయతీ అధికారుల సమన్వయంతో పనిచేస్తే సత్ఫలితాలు సాధ్యమవుతాయని మురళీకృష్ణ గుర్తు చేశారు. వినుకొండను హార్టికల్చర్ అగ్రికల్చర్ హబ్బుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తున్న జీవి ఆంజనేయులుకు మనమందరం అండగా నిలిచి బాధ్యతగా పనిచేయాలని మురళీకృష్ణ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ధి పొందేలా చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు అధికారులపై ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎండిఓ, ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పంచాయతీ ప్రత్యేక అధికారులు, పాల్గొన్నారు.

# లాకప్ డెత్ ఘటనలో పోలీస్ అధికారులకు మరణ శిక్ష తీర్పుతోనైనా "ఖాకీ"లు మారాలి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 8)**

తమిళనాడులో కరోనా సమయంలో మొబైల్ షాప్ తెరిచి ఉంచారని తండ్రి కొడుకులు జయరాజ్, బెన్నిక్ లను చిత్రహింసలు పెట్టి లాకప్ డెత్ చేసిన తొమ్మిది మంది పోలీస్ అధికారులకు మదురై కోర్టు మరణశిక్ష విధించడం చారిత్రాత్మకమని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. బుధవారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమిషన్ సుప్రీం కోర్టులు చట్టాల అమలుపట్ల పోలీసుల చట్ట వ్యతిరేక చర్యల పట్ల ఎన్నిసార్లు మందలించిన ఖాకీ లలో మార్పు రాదన్నారు. చట్టాలను ధిక్కరించే వారిలో మొదటి స్థానంలో పోలీస్ అధికారులే ఉంటారన్నారు. అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో పోలీసులు దళితుల్ని మైనార్టీలను వేధిస్తూ కస్టడీ హింసలకు గురి చేస్తుంటారన్నారు. లాకప్ డెత్ ఎన్‌కౌంటర్లు జరిగినప్పుడు హత్యా నేరం కింద కేసు కట్టి విచారణ చేయకుండా అనుమానాస్పద మరణం కింద కేసు కట్టి కేసుల నుండి సంబంధిత పోలీసు అధికారులు తప్పించుకుంటున్నారన్నారు. 1996లో ఒంగోలు లో జరిగిన గడ్డం ఏడుకొండలు లాకప్ డెత్ ఘటనలో తాము నెలరోజులపాటు ఆందోళన చేసి రిటైర్డ్ హైకోర్టు జడ్జి పద్మనాభ గౌడ్ చే న్యాయ విచారణ జరిపించి పోలీసు అధికారులకు శిక్షలు వేయించడం రాష్ట్రంలోనే మొదటిసారిగా జరిగిందన్నారు. ఒంగోలు తాలూకాలో బంగారు చెవి కమ్మలు కుదోపెట్టాడని సాగుతో గుర్రం రామయ్య అనే దళితుడిని లాకప్ డెత్ చేశారన్నారు. తరువాత మద్దిపాడు పోలీస్ స్టేషన్లో దళిత మహిళ అన్నవరపు శ్రీదేవిని అగ్రకులాల తప్పుడు ఫిర్యాదుతో టార్చర్ చేసి లాకప్ డెత్ చేశారన్నారు. ఒంగోలు వన్ టౌన్ లో షేక్ ఖాజావలి అనే ముస్లింను కూడా లాకప్ డెత్ చేసి శవాన్ని ఒంగోలు రిమ్స్ లో దాచి పెట్టారన్నారు. అలాగే బేస్తవారిపేటలో భార్య భర్తల వివాదంలో గంగిశెట్టి తిరుపతయ్య అనే యువకుడిని కూడా లాకప్ డెత్ చేసిన ఘటనలో కూడా తాము పోరాడి బాధితుల కుటుంబానికి న్యాయం చేశామన్నారు. ఈ లాకప్ డెత్ ఘటనలన్నిటిపై తాము ఆందోళన చేసి పోలీస్ అధికారులను సస్పెండ్ చేయించడం బాధితులకు నష్టపరిహారం ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించటం జరిగిందన్నారు. పోలీసుల కస్టడీ టార్చర్ లో మార్పు మార్పులు వచ్చి అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో పౌరులను చిత్రహింసలు పెట్టటం వారు వారి ఇళ్లల్లో ఉరి వేసుకొని చనిపోవడం గుడ్లూరు పోలీస్ స్టేషన్లో రెడ్డి కులానికి చెందిన యువకుడు ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కమ్మ కులానికి చెందిన యువకుడు పోలీసు హింసకు ప్రాణాలు తీసుకున్నాడు అన్నారు. 2016 సంవత్సరంలో గోళ్ళమూడు తిరుపాలు అను ఎస్సి మాదిగ కులస్తుడు పల్లెకు సంబంధించిన వివాదంలో పోలీస్ స్టేషన్ కు వెళ్ళగా అప్పటి జే పంగులూరు ఎస్సై బలగాని జగన్మోహన్రావు కాసా కిరణ్ కుమార్ అనువారు అధికార పార్టీ నాయకుల ఆదేశాలతో గొల్లమూడి తిరుపాలను పోలీస్ స్టేషన్లో కట్టేసి లాఠీలతో కుల్ల పొడిచి చిత్రహింసలు పెట్టిన ఘటనలో ఒంగోలు ఎస్సీ ఎస్టీ కోర్టు సదరు ఎస్సై జగన్మోహన్రావుకు కానిస్టేబుల్ కిరణ్ కుమార్ కు మూడు సంవత్సరముల చొప్పున జైలు శిక్ష 2024 సంవత్సరంలో విధించిందన్నారు. కేవలం లాకప్ డెత్ చేసినా పోలీస్ అధికారులకు జైలు శిక్షలు జీవిత ఖైదీలు విధిస్తున్న ఖాకీ వ్యవస్థలో మార్పులు రావడం లేదన్నారు. పోలీసు అధికారులు పోలీస్ స్టేషన్లో చేస్తున్న దళిత మైనార్టీలపై చేస్తున్న థర్డ్ డిగ్రీ పై పోలీస్ కేసులు నమోదు చేయరన్నారు ప్రైవేట్ కేసులు పెట్టి పోలీసులపై న్యాయపోరాటం చేయాలంటే ఖర్చుతో కూడుకున్న పని అన్నారు. తమిళనాడు లాకప్ డెత్ ఘటనలో కూడా సిబిఐ విచారణ జరిపింది కాబట్టి పోలీసు అధికారులకు శిక్ష పడిందన్నారు. ఉగ్రవాదులకు తీవ్రవాదులకు న్యాయస్థానాలు విధించే మరణశిక్ష చట్టాన్ని పరిరక్షించే చట్టాల రక్షకులైన పోలీస్ అధికారులకు లాకప్ డెత్ ఘటనలో మరణ శిక్ష కనువిప్పు కావాలని నీలం నాగేంద్రరావు సూచించారు.

# స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ని సందర్శించిన అధికారులు



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఏప్రిల్ 8)**

సీడాప్ కనిగిరి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఇనిస్టిట్యూట్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ని బుధవారం జిల్లా డీఆర్‌డీఏ పీడీ నారాయణ, జిల్లా సీడాప్ జేడీఎం శ్రీనివాసులు సందర్శించారు. అందులో భాగంగా జిల్లా డీఆర్‌డీఏ పీడీ నారాయణ తరగతి గదులు, ఐటీ ల్యాబ్, కుట్టు మిషన్ ల్యాబ్, క్యాంటీన్, హాస్టల్ వసతులు తనిఖీ చేశారు. ఇనిస్టిట్యూట్ లోని, సౌకర్యాలు, కోచింగ్ నాణ్యత, భద్రత , క్యాంటీన్ మెనూ తదితర విషయాలు విద్యార్థులను అడిగి తెలుసుకొని సంతృప్తి చెందారు. తదుపరి విద్యార్థులకు సీడాప్ నుంచి అందిస్తున్న ఉచిత శిక్షణా కార్యక్రమాలు, శిక్షణానంతరం జాబ్ ప్లేస్ మెంట్ గురించి అవగాహన కల్పించారు. విద్యతోనే భవిష్యత్తుకు భరోసా, గౌరవం లభిస్తుందని తెలియజేశారు. కాంపిటేటివ్ పరీక్షలకు ఎలా సిద్ధపడాలో వివరిస్తూ, ఉద్యోగ ప్రయత్నాల్లో విజయం సాధించడానికి విద్యార్థులకు మెళకువలు తెలియజేసి, ఫ్రీ మెటీరియల్ అందించారు. సీడాప్ అందించే ఉచిత నైపుణ్య, ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోని భవిష్యత్తులో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని సీడాప్ జేడీఎం శ్రీనివాసులు పర్యవేక్షించి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థులకు విలువైన సలహాలు, సూచనలు అందించిన జిల్లా డీఆర్‌డీఏ పీడీ నారాయణకు ఆర్‌డీ ఇనిస్టిట్యూట్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వీణ మువ్వా రంగ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీవో నర్మదా, ఆర్‌డీ ఇనిస్టిట్యూట్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కనిగిరి ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయ సేవలను ఉచితంగా పొంది

### సమస్యలను పరిష్కరించుకోవచ్చు

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 8)

బాధిత మహిళలకు సఖీ వన్ స్టాప్ సెంటర్ రూపంలో అందించే వైద్య, పోలీస్, కౌన్సిలింగ్, వసతి, న్యాయ సేవలను ఉచితంగా పొంది తమ సమస్యలను పరిష్కరించు కోవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి శ్రీ షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. బుధవారం ఒంగోలు పట్టణంలోని రిమ్స్ ఆసుపత్రి ఆవరణలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్ ను న్యాయమూర్తి సందర్శించి అక్కడ ఉన్న బాధిత మహిళలను పరామర్శించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహిళలకు అందించే ఉచిత న్యాయ సహాయము, ఉచిత న్యాయవాది నియామకం గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ప్రతి మహిళ శారీరకంగా నువ్వు మరియు మానసికంగాను ఆరోగ్యంగా ఉండడం వలన కుటుంబము సమాజం కూడా ప్రగతి సాధిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అక్కడ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ నిర్వాహకరాలు జ్యోతి సుప్రియ, ఏఎస్ఐ వేమా గౌతమి, ఐసిడిఎస్ సిబ్బంది బి రత్న ప్రసాద్, అనిత, లక్ష్మీ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు. తదనంతరం న్యాయమూర్తి రామ్ నగర్‌లో గల బాలసదన్, శిశుగృహాను పరిశీలించి అక్కడ ఉన్న విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న వసతి, భోజన సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జోనల్ జస్టిస్ లీగల్ అడ్వైజర్ బి రత్నప్రసాద్, శ్రీలక్ష్మి, అనిత, ప్రమీల పాల్గొన్నారు.

# భూగర్భ జలాల పెంపే లక్ష్యం





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 8)

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో డాక్టర్ పి సుజాత అధ్యక్షతన జలధార జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా మండల ప్రత్యేక అధికారి ఎస్ ఈ ఇరిగేషన్ అధికారి జి వరలక్ష్మి మాట్లాడుతూ భూగర్భ జలాలను సంరక్షించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వర్షపు నీటిని సమర్థంగా నిలువ చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో నీటి కొరత సమస్యను అధిగమించవచ్చని అన్నారు. అలాగే సాగునీటి సంఘాల సభ్యులు చురుకుగా పాల్గొని 100 రోజుల ప్రత్యేక డ్రైవ్ ద్వారా చెరువుల లోతు పంపు మట్టి తొలగింపు కాలవల శుద్ధి మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆమె తెలిపారు. అనంతరం పొన్నలూరు చెరువుల పరిశీలించి తగ సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ రవి, ప్రదీప్, సిహెచ్ కోటేశ్వరరావు మహేందర్ రెడ్డి, ఏపీ ఓ సుధాకర్, నీటి సంఘం అధ్యక్షులు మండవ ప్రసాద్, సన్నమూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి వనరులను సంరక్షించుకుందాం

**అప్పుడే ప్రతి ఎకరాకు నీరు అందించగలం**

**అధికారులు, సాగునీటి సంఘాల చైర్మన్లకు ఎమ్మెల్యే ఇంటూరి సూచన**

**జలధార కార్యక్రమంలో భాగంగా కొండికందుకూరు చెరువు సందర్శన**

**రూ.2.5 కోట్లతో రాళ్లపాడు రిజర్వాయర్, రూ.10 కోట్లతో చెరువులు అభివృద్ధి చేస్తున్నాం**

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 8)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలధార – జలహారతి – సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని 45 సాగునీటి సంఘాల చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతు నాయకులు, అధికారులతో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా కందుకూరులోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో... వారందరితో సమావేశం నిర్వహించారు. చెరువులు, ఇతర నీటి వనరులకు సంబంధించి, కూటమి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు, విడుదలైన నిధులు, పనుల వివరాలు, పెండింగ్ పనుల గురించి సుదీర్ఘంగా చర్చించారు. వాన నీరు, ఇతర వనరుల ద్వారా వచ్చే నీటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించడమే ధ్యేయంగా అధికారులు, సాగునీటి సంఘాల చైర్మన్లు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సాగునీటికి సంబంధించిన సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా, కందుకూరు మండలం కొండికందుకూరు చెరువును రైతులతో కలిసి ఎమ్మెల్యే నాగేశ్వరరావు సందర్శించారు. అక్కడ పూజలు చేసి, జలహారతి ఇచ్చారు. కొండికందుకూరు చెరువు అభివృద్ధి, ఆయకట్టు, కాలువలు, తూముల గురించి రైతులతో మాట్లాడారు. అలాగే గ్రామస్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, వాటి పరిష్కారాలపై చర్చించారు. నియోజకవర్గ ప్రజల జీవనాడి అయిన రాళ్లపాడు రిజర్వాయర్ అభివృద్ధికి ఇప్పటికే 2.5 కోట్లు ఖర్చు చేసినట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెల్లడించారు. అలాగే పలు చెరువుల రిపేర్లు, అభివృద్ధి పనుల కోసం పది కోట్లు మంజూరయ్యాయని, పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. రైతుల విషయంలో అధికారులు కూడా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఇరిగేషన్ డిఈ హాజరతయ్య, రాళ్లపాడు ప్రాజెక్ట్ డిఇ లు వెంకటేశ్వర్లు, శేషయ్య, రాళ్లపాడు రిజర్వాయర్ ఆయకట్టు చైర్మన్ ఏలూరు వెంకటేశ్వర్లు, వి ఆర్ కోట సప్లై ఛానల్ చైర్మన్ తల్లపనేని రవీంద్ర, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు మండలం మాజీ టిడిపి అధ్యక్షులు నార్నే రోశయ్య, కంద్రా మాల్యాద్రి, పార్టీ నాయకులు ఈదర నర్సయ్య, రెబ్బవరపు మాల్యాద్రి, నిమ్మకాయల రామకృష్ణ బోడపాటి అనిల్, నాదెళ్ల వెంకటరమణయ్య, ఏకాంబరం వెంకటరావు, గంగవరపు బ్రహ్మయ్య, షేక్ రఫీ, షేక్ రూబీ వడ్డెళ్ళ రవిచంద్ర, నియోజకవర్గంలోని చెరువు ఆయకట్టు చైర్మన్లు, రైతులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.





# డ్రగ్స్ గంజాయి లేని సమాజాన్ని నిర్మిద్దాం

### డివైఎఫ్ఐ యాంటీ డ్రగ్స్ ఫోర్మ్ ఆధ్వర్యంలో జనచైతన్య జీపు యాత్ర

### మత్తు పదార్థాలకి దూరంగా ఉండాలని ఒంగోలు పట్టణంలో విద్యార్థుల ర్యాలీ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 8)

విద్యార్థులు, యువకులు ప్రజలు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు లేని సమాజాన్ని నిర్మూలించడం కోసం ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే వి పిచ్చయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి కే రమాదేవి, బాలల సంఘం డ్రగ్సు ఫోరం నాయకుడు సిహెచ్ వినోద్ లు అన్నారు. బుధవారం డివైఎఫ్ఐ యాంటీ డక్స్ ఫోరం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, పిఎన్ఎమ్, జీప్ జాత ఒంగోలు కి వచ్చిన సందర్భంగా పట్టణంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మన సమాజాన్ని వేధిస్తున్న అత్యంత ప్రమాదకర సమస్యలో గంజాయి మరియు మాదక ద్రవ్యాల వేసనం ప్రధానంగా మారింది. గంజాయికి అలవాటు పడిన మైకంలో చిన్నపిల్లలపై హత్యాచారాలు పెరిగిపోయాయని. ప్రకాశం జిల్లాలో ఏకంగా గంజాయి తోటలోనే పండిస్తూ అరెస్ట్ అయిన దాకలు కూడా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో గంజాయి విపరీతంగా పెరిగిపోయిందని. దీనిని నివారించాల్సిన ప్రజాప్రతినిధులే గంజాయి తీసుకుంటూ పట్టుబడుతున్నారన్నారు. గంజాయి మత్తు పదార్థాల పట్ల విద్యార్థులు చిన్న పిల్లలు యువకులు జాగ్రత్తగా ఉండాలని వాటికి దూరంగా ఉండాలని గంజాయి డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మూలించడం కోసం చేస్తున్న జీపు యాత్రలో ఈ పోరాటంలో ప్రతి ఒక్కరు కలిసి రావాలని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకి గంజాయికి దూరంగా ఉండాలని చాక్లెట్లు బిస్కెట్లు రూపంలో గంజాయి ముఖాలు వాళ్ళ వ్యాపారం కోసం యువకుల్ని నాశనం చేస్తున్నారని. పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిధులు ఎందుకు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరస్వామి, పిఎన్ఎం జిల్లా నాయకురాలు సుజాత, డివైఎఫ్ఐ నాయకులు నవీన్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆకాష్, ప్రశాంత్, ఐద్వా నాయకులు టి విజయమ్మ, దివ్య, సంతోషమ్మ, సిఐటియు నాయకులు తంగిరాల మహేష్, తమ్మి శ్రీను, టి శ్రీనివాసరావు, జి నరసింహ, డివైఎఫ్ఐ నాయకుడు సిహెచ్ మోహన్, టి సురేష్, ప్రవీణ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాచకొండలో వైభవంగా పట్టాభిరామాలయ నూతన ప్రతిష్ఠ మహోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఏప్రిల్ 8)

మార్కాపురం జిల్లా పుల్లలచెరువు మండలం రాచకొండ గ్రామం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. గ్రామ ప్రజల ఆకాంక్షలతో నిర్మితమైన శ్రీ శ్రీ శ్రీ పట్టాభిరామాలయంలో నూతన ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ పుణ్యకార్యక్రమానికి ప్రాంతవ్యాప్తంగా భక్తులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత భారీ సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఎర్రగొండపాలెం శాసనసభ్యుడు తాటిపర్తి చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు హాజరయ్యారు. వీరికి గ్రామ పంచాయతీ ప్రతినిధులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. తాళాలు, మంగళవాయిద్యాల నినాదాల మధ్య ఆలయానికి చేరుకున్న వారు, నూతన ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చారణలు, హోమయాగాలు, అర్చకుల పర్యవేక్షణలో నిర్వహించబడగా, ఆలయ పరిసరాలు భక్తి వాతావరణంతో నిండిపోయాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాచకొండ గ్రామ ప్రజల అంకితభావంతో నిర్మితమైన ఈ పట్టాభిరామాలయం భక్తికేంద్రంగా నిలుస్తుంది. గ్రామ అభివృద్ధి, సాంస్కృతిక పునరుద్ధరణకు ఇది నాంది అవుతుంది. దేవాలయ అభివృద్ధికి నా వంతు సహాయాన్ని అందిస్తాను" అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఈ ఆలయం రాచకొండ ప్రజల విశ్వాసానికి ప్రతీక. భవిష్యత్తులో ఆలయం పరిసరాల అభివృద్ధికి ప్రభుత్వ సహకారం తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఏళ్ల తరబడి గ్రామ ప్రజల కోరికగా ఉన్న ఆలయ నిర్మాణం నేడు వైభవంగా పూర్తవడం ఆనందకరమని పేర్కొన్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాల్గొన్న ఈ మహోత్సవం గ్రామానికే ఓ పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చింది. కార్యక్రమం అనంతరం నిర్వహించిన అన్నసమారాధనలో వేలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. రాచకొండ గ్రామ చరిత్రలో ఈ నూతన ప్రతిష్ఠ మహోత్సవం చిరస్థాయిగా నిలిచే వేడుకగా భక్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి





(షణ్ముఖ వెలుగు, వలేటివారిపాలెం, ఏప్రిల్ 8)

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. బుధవారం ఆయన వలేటివారిపాలెం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో రెవెన్యూ సమస్యలు, గ్రీవెన్స్ అర్జీలను పరిష్కరిస్తున్న తీరుపై సబ్ కలెక్టర్ డి హిమవంశీతో కలిసి ఆయన సమీక్షించారు. మండలానికి త్వరలోనే రెగ్యులర్ తహసీల్దారును నియమిస్తామని చెప్పారు. రెవిన్యూ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోని స్పష్టం చేశారు. గ్రీవెన్స్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, అర్జీదారులకు సహేతుకమైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపైనా కలెక్టర్ సమీక్షించారు. ఈ ప్రాంతంలో మైనింగ్ చేపట్టనున్న జెఎస్‌డబ్ల్యు కంపెనీ కోసం అవసరమైన భూముల లభ్యత, వాటి సర్వే, సేకరణ కోసం స్థానికంగా చేపడుతున్న చర్యలపై కలెక్టర్ ఆరా తీశారు. 167 (బి) రోడ్డుకు భూసేకరణ – పరిహారం చెల్లింపుపైనా ఆయన సమీక్షించారు. ఈ పనులను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. మండలంలో ఉపాధి హామీ పనులను ముమ్మరంగా చేపట్టాలని, ఉపాధి కూలీలను పూర్తిస్థాయిలో పనులలో భాగస్వాములను చేయాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ప్రత్యేకంగా చేపట్టిన మంచినీటి ట్యాంకుల శుద్ధీకరణ ప్రక్రియలో నిర్లక్ష్యం ఉండకూడదని ఆయన పునరుద్ఘటించారు. నీటి వనరులకు అవసరమైన మరమ్మతులు చేపట్టి పునరుద్ధరించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ' జలధార – జల హారతి ' కార్యక్రమాన్ని మండలంలో విజయవంతంగా నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక పైనా కలెక్టర్ ఆరా తీశారు. ఆయా కార్యక్రమాలను మండల స్థాయిలో అధికారులు సమన్వయంతో చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలోని రికార్డు రూము, ఇతర సెక్షన్లను వారు పరిశీలించారు. రికార్డుల భద్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. తమ సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలతోనూ వారు మాట్లాడారు. వారి వెంట డిప్యూటీ తహసిల్దార్ మధుబాబు, ఎంపీడీవో, ఏపీవో, ఇతర అధికారులు ఉన్నారు.



# మహిళలను కించపరిచే రాతలు రాసిన ఎబిఎన్ రాధాకృష్ణ క్షమాపణ చెప్పాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 8)

ఎబిఎన్ ఆంధ్రజ్యోతి తొలి పలుకులో మహిళలను, ముఖ్యంగా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కుటుంబ సభ్యులను కించపరిచే విధంగా వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు. బుధవారం ఒంగోలు సమీపంలోని త్రోవగుంట వద్ద ఉన్న ఆంధ్రజ్యోతి కార్యాలయం సమీపంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చీరాల రోడ్డు పై బైటాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసేలా రాసిన రాధాకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మహిళలపై అవమానకర వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి, సామాజిక విలువలకు విరుద్ధమన్నారు. రాజకీయ విమర్శలు చేయవచ్చని, కానీ మహిళలను లక్ష్యంగా చేసుకుని రాయడం అసహ్యకరమని అన్నారు. మహిళల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మీడియా సంస్థలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మహిళల మనోభావాలను దెబ్బతీసే వ్యాఖ్యానాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదన్నారు. కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి లాగడం, వారిని అవమానించేలా మాట్లాడటం సమాజం అంగీకరించదన్నారు. మహిళలను అవమానించే ధోరణి కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ రాజకీయాల్లో విభేదాలు సహజమని, పత్రిక విలువలు మరచి రాజకీయ పార్టీ పక్షాన  వ్యక్తిగత విమర్శలు, కుటుంబాలపై దూషణలు చేయడం సరికాదన్నారు. ప్రజా జీవితంలో ఉన్న వారిని విమర్శించాలంటే విధానాలపై, పాలనపై చేయాలని, మహిళల గౌరవాన్ని దెబ్బతీయడం అనాగరికమని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కె.పి. నాగార్జున రెడ్డి, కె. ఆదెన్న మాట్లాడుతూ మీడియా సంస్థలు సంచలనాల కోసం మహిళలను కించపరిచే వ్యాఖ్యలకు వేదికలు కావద్దన్నారు. మహిళల పట్ల గౌరవం లేకుండా వ్యవహరించే వారిని ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఒంగోలు ఇన్‌చార్జి చుండూరు రవి, కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ మహిళల గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాధాకృష్ణ వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని, లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల గౌరవాన్ని కాపాడాలని, అవమానకర వ్యాఖ్యలను ఖండించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఒంగోలు పట్టణ సిఐలు ఎం శ్రీనివాసరావు, వై నాగరాజు, తాలూకా సిఐ విజయకృష్ణ పెద్ద ఎత్తున బందోబస్త్ ఏర్పాటు చేశారు










## రెవెన్యూ సమస్యల పై వచ్చే అర్జీల పై ప్రత్యేక దృష్టి

### జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి





(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 8)

రెవెన్యూ సమస్యలపై వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ముండ్లమూరు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమావేశమై పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌లలో రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీల పురోగతి, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, 22ఏ కేసులు, జీరో ఖాతాలు, రీ సర్వే, డిజిటలైజేషన్ ఆఫ్ రెవెన్యూ రికార్డ్స్ తదితర అంశాలపై అంశాల వారీగా సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లలో రెవెన్యూ సమస్యలపై వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరం నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, డిజిటలైజేషన్ ఆఫ్ రెవెన్యూ రికార్డ్స్‌ను డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను త్వరగ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ముండ్లమూరు తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది, విఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## తడిపొడి చెత్త సేకరణ కేంద్రాలను పరిశీలించిన డిపిఓ వెంకటేశ్వరరావు





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఏప్రిల్ 8)

మండలంలోని గ్రామ పంచాయతీ క్షేత్రస్థాయిలలో ఉన్న తడి, పొడి చెత్త సేకరణ కేంద్రాలను డిపిఓ వెంకటేశ్వరరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీతానాగులవరం గ్రామ పంచాయతీలో ఏర్పరిచిన చెత్త కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో సంబంధిత అధికారులు పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేయడం వలన వాటి వల్ల కలిగే ప్రయోజనాలు, శాస్త్రీయ పద్ధతిలో ఎరువులను ఎలా తయారు చేయాలో ప్రోత్సాహ విధానాన్ని తెలియపరిచారు. వర్మీకంపోస్ట్ ఎరువులు తయారు చేసే విధానాన్ని అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక సీతానాగలవరం గ్రామంలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు గ్రామ ప్రజలు ఏర్పాటు చేసిన చలివేంద్రమును జిల్లా పంచాయతీ అధికారి ఎం వెంకటేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రమును ప్రారంభించడం మంచి శుభ పరిణామమని అన్నారు. దీంతో ఎంతో మంది ప్రయాణికులకు చలివేంద్రం చాలా ఉపయోగపడుతుందన్నారు. వేసవిలో స్వచ్ఛమైన మినరల్ వాటర్‌ను పాఠశాలకు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ అభివృద్ధి అధికారి జయరాం నాయక్, డిప్యూటీ ఎంపీడీవో రాఘవరావు, పంచాయతీ కార్యదర్శి, ఇతర గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. వేరు చేసేందుకు తగిన సూచనలు చేశారు. వర్మీ కంపోస్ట్ తయారు చేసే విధానాన్ని కింది స్థాయి అధికారులను ఎలా చేస్తారో అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో పారిశుధ్యం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలను అనారోగ్యాల నుండి కాపాడాలని కోరారు. అంతే గాక గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

# 12న మండల స్థాయి క్విజ్ పోటీలు

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 8)

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చిన్నగంజాం అంబేద్కర్ నగర్ కు చెందిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఉద్యోగుల సంఘం, గ్రామ పెద్దలు, యూత్ వారి ఆధ్వర్యంలో చిన్నగంజాం అంబేద్కర్ నగర్లోని రీడింగ్ రూమ్ వద్ద ఆదివారం సాయంత్రం 6 గంటలకు మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉద్యోగుల సంఘం సభ్యులు గుంటూరు వినయ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో మొదటి బహుమతి 7000 రెండవ బహుమతి 4000 మూడో బహుమతి 3000 నాల్గొవబహుమతి 2000 రూపాయల బహుమతులు కలవని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 990880 8336 కు సంప్రదించాలన్నారు.

# ఒంగోలులో బీజ్ పార్టీ రిలే నిరాహార దీక్ష

## 11న ఆమరణ నిరాహార దీక్షకు రామ చంద్ర యాదవ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 8)

ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ వద్ద బీసీ వై పార్టీ ఆధ్వర్యంలో బీసీల ఐదు డిమాండ్ల సాధన కోసం రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ వై పార్టీ ఒంగోలు నియోజకవర్గ కన్వీనర్ గాలం బలరామ్ నాయకత్వం వహించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు న్యాయం చేయాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా న్యాయవాదులు పాలెపోగు బాబురావు,ఖ.శ్రీనివాసరెడ్డి, సాహో ఫౌండేషన్ అధ్యక్షులు చిట్టి బాబు, మిరయరాజు గారు వచ్చి బీసీలకు సంబంధించిన ఈ ఐదు డిమాండ్లు న్యాయమైన వని తమ సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ రిలే నిరాహార దీక్షలో బీసీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ ఒంగోలు నియోజవర్గ కన్వీనర్ గాలం బలరామ్, పిఎసి సభ్యురాలు మీసాల సామ్రాజ్యం, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీనివాస్‌రావు, సంతనూతలపాడు నియోజకవర్గ కన్వీనర్ వెంకటరమణ, సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కావేటి కృష్ణ, పిన్నిబోయిన వినోద్ కుమార్, కందుకూరు నియోజకవర్గ యూత్ కన్వీనర్, బీసీవై పార్టీ మహిళా నాయకురాలు సిరిమల్లె రాజ్యలక్ష్మి, తోక వీరయ్య, ఇనుముక్కల ప్రదీప్, బుర్ల ప్రసాద్ యాదవ్, మల్లెబోయిన రాజు యాదవ్, సన్నిబోయిన మాల్యాద్రి పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం వద్ద వేతనాలు చెల్లించాలంటూ నిరసన




(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 8)

మున్సిపల్ కార్మికులకు మార్చి నెల వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు ఉసురుపాటి శామ్యూల్ మాట్లాడుతూ, పెండింగ్ వేతనాలతో పాటు 12వ పీఆర్సీ అమలు చేయాలని, సమ్మె సమయంలో కుదిరిన ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదనంగా కనీస వేతనాలు అమలు, కార్మికుల సంఖ్య పెంపు, మహిళా కార్మికులకు రక్షణ, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంపు, డైలీ వేజ్ కార్మికులను ఆప్కాసులో చేర్పు వంటి పలు సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# అవధాన సురభిళం

# అవధానంతో ప్రతిభ చాటిన సురభి శంకర శర్మ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 8)



ధార,ధారణ,ధైర్యంతోసాగే సాహితీప్రక్రియ అష్టావధానం. షిరిడీసాయి కల్చరల్ మిషన్ లాయర్ పేట ఒంగోలువారి నిర్వహణలో జరిగిన సురభి శంకర శర్మ అష్టావధానం సాహితీ పిపాసువులను ఆద్యంతం అలరింపచేసింది. జాతీయ సాహిత్య పురస్కారగ్రహీత అవధానధుని సురభి శంకరశర్మ చేసిన ఈ అవధాన సభకు డాక్టర్ రావిపాటి ప్రసాదరావు అధ్యక్షులుగా, ఏపి జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ సాహితీవేత్త డాక్టర్ శ్రీకృష్ణవేణి అతిథులుగా పాల్గొన్నారు. దత్తపది ప్రాశ్నికులు -పంది, పంది ,పంది, పంది, పదాలను వేరే అర్థాలలో ఉపయోగస్తూ పెళ్లి సన్నివేశం పై ఉత్పలమాలలో పద్యం కోరారు. "పంది"రి శోభలోవెలుగ, బాగుగ దీర్చగ పెండ్లికూతు కొ"ప్పంది"యు వేసెపూలజడ నంగనలెంతయొ ప్రేమజూపి మె"ప్పంది"యు వచ్చె నావరుడు నామెకు తాళిని గట్ట మోదనా "స్పంది"త చేతనుండగుచు భద్రములయ్యెను పెండ్లివేడుకల్. అని సురభి పూరించారు. సమస్య ప్రాశ్నికులు పగ కల్గన్ సమకూరు సౌఖ్యములు సుస్పష్టంబులీవాక్కులౌ అని ఇవ్వగా, మగవారైనను స్త్రీ జనంబయిన కామక్రోధమోహాదులన్ జగమెందెన్నడు లొంగిపోక మది విశ్వాసమ్ము పెంపొందగా, వగపున్ జెందక శాంతబుద్ధి నరిషడ్వర్గంబు ఛేదించి, "చం పగ" గల్గన్ సమకూరు సౌఖ్యములు సుస్పష్టంబులీవాక్కులౌ అని అవధాని సురభి సమర్థవంతంగా పూరణ చేశారు. న్యస్తాక్షరి ప్రాశ్నికులు యుద్ధ నివారణకు శాంతికాముక భారతదేశం సందేశం కావాలని మత్తకోకిల వృత్తంలో పద్యాన్ని కోరారు. 1వపాదంలో 3వ అక్షరం "సా", 2వ పాదంలో 1వ అక్షరం "యి", 3వ పాదంలో 11వ అక్షరం "బా", 4వ పాదంలో 6వ అక్షరం "బా" సాయిబాబా వచ్చేటట్లు పద్యమడిగారు. శాంతి "సా" ధనజేయగవలె సర్వ మానవ రక్షకై, "యిం"తలింతలు స్వార్థబుద్ధులు హెచ్చుచుండెను జూడగా, ధ్వాంత మందున ముంచివేయును "బాం"బు సంస్కృతి విశ్వమున్ భ్రాంతచిత్తుల "బా"గుజేయగ భారతమ్మొక మార్గమౌ. అని సురభి పూరించారు. వర్ణన ప్రాశ్నికులు, ఒంగోలు విశిష్టతను శార్దూల పద్యంలో వర్ణించమని అడుగగా..సింగంబౌచును దూకునుద్యమములన్, శ్రేయమ్ము కాంక్షించుచున్ బంగారంబుగ వెల్గుచుండు కళలన్, ప్రత్యేకతన్ జాటుచున్ పొంగారున్ గద నవ్యభావములకన్ ప్రోత్సాహమై యిద్దియున్, ఒంగోల్ గిత్తలు విశ్వకీర్తిగనియెన్, ఓహోహొ ఒంగోలనన్. అని సమస్యను పూరించారు అవధాని సురభి. అష్టావధాని మానేపల్లి నాగకుమార శర్మ సభా సంచాలకులుగా. వ్యవహరించారు. నిషిద్ధాక్షరికి-అష్టావధాని దూపాటి రామాచార్యులు, న్యస్తాక్షరికి-అష్టావధాని డాక్టర్ జిల్లెళ్ళ వరప్రసాద్, దత్తపదికి డాక్టర్ రామచంచంద్రుని రమేష్, సమస్యకు-గుడ్లూరి వేంకటేశ్వరరాయకవి, వర్ణనకు-తెలుగు ఉపన్యాసకులు యడ్లపల్లి శ్రీరామమూర్తి, ఆశువుకు అక్షర సాహితీ సమితి అధ్యక్షులు యంవియస్ శాస్త్రి, మీమాట-నాపాటకు విశ్వకళాభారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వరశర్మ, అప్రస్తుతప్రసంగం- అంశానికి సంస్కృతోపన్యాసకులు దొప్పలపూడి వేంకటరావు ప్రాశ్నికులుగా పాల్గొన్నారు. అవధాన అనంతరం, డాక్టర్ రావిపాటి ప్రసాదరావు, షిరిడిసాయి కల్చరల్ మిషన్, నిర్వాహకులు అష్టావధాని సురభి శంకర శర్మతో పాటు పృచ్ఛకులను ఘనంగా సత్కరించారు.



# విద్యార్థులు, యువకులు జీవితాలను నాశనం చేసుకోవద్దు

## మత్తు పదార్థాలకి వ్యతిరేకంగా ఉద్యమించాలి

## డివైఎఫ్ఐ యాంటీ డ్రగ్స్ జన చైతన్య జీపు యాత్ర

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 8)






విద్యార్థులు యువకులు మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకి దూరంగా ఉండాలని విద్యార్థులు యువకులు మీ జీవితాలను నాశనం చేసుకోవద్దు అని గంజాయి లేని సమాజాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే వి పిచ్చయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి కె రమాదేవి, యాంటీ డ్రగ్స్ ఫోరమ్ బాలలసంఘం నాయకులు సిహెచ్ వినోద్‌లు అన్నారు. బుధవారం ఉదయం ఉలవపాడు కు డివైఎఫ్ఐ యాంటీ డ్రగ్స్ జీపు యాత్ర వచ్చిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మన సమాజాన్ని వేధిస్తున్న అత్యంత ప్రమాదకర సమస్యల్లో గంజాయి, మాదక ద్రవ్యాల వ్యసనం ప్రధానంగా మారింది. ముఖ్యంగా విద్యార్థులు యువకులును లక్ష్యంగా చేసుకొని డ్రగ్స్ మాఫియా తమ వల విసురుతుందని అన్నారు. మహిళలలు కూడా తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు వాడే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని వాటిని అరికట్టేందుకు కలిసి రావాలని తమ పిల్లల్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలని వారు అన్నారు. నేటి సమాజంలో డ్రగ్స్ గంజాయిని నిర్మాలించాల్సిన ప్రజాప్రతినిధులే డ్రగ్స్ ని వాడుతూ, పోలీసులకు దొరుకుతున్నారని. 7 సంవత్సరాల బాలికలపై అత్యాచారాలు జరుగుతున్నాయని. రాష్ట్రంలో గంజాయిని పట్టుకుంటున్నారని దీన్ని పూర్తిగా నిర్మూలించాలని వారు అన్నారు. అనంతరం మత్తు పదార్థాలు వాడకూడదని ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా నాయకులు స్వాగతం పలికారు. ఉలవపాడులోని వరదాయమ్మ కాలనీలో, వరిగచేను సంఘంలో జీవీఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జేబు యాత్ర బృందం పర్యటించింది. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరస్వామి., నాయకులు ఆకాష్. ప్రశాంత్. విజయ్. పిఎన్ఎమ్ జిల్లా నాయకురాలు సుజాత. డివైఎఫ్ఐ నాయకులు నవీన్. మహిళా సంఘం నాయకురాలు ఎన్ పద్మ. ఎస్ కే మల్లిక తదితరులు పాల్గొన్నారు

# 21 గ్యాస్ సిలిండర్‌లు సీజ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 8)

ఒంగోలు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ కొల్లి శ్రీనివాసరావుకి వచ్చిన సమాచారం మేరకు ఒంగోలు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్మెంట్ సీఐలు రవి బాబు, రాఘవరావు, ఎస్ఐ నాగేశ్వరావు, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రాధాకృష్ణ, సిబ్బంది బుధవారం గంగవరం గ్రామంలో ఏరాసి కృష్ణరెడ్డి పార్క్ ప్రక్కన గల అనధికార గోడౌన్‌లో ఓనర్ పదార్తి కుమార్ రాజా అక్రమంగా కమర్షియల్ 5 సిలిండర్స్, 16 డోమెస్టిక్ సిలిండర్స్ వెరసి 21 సిలిండర్లు నిల్వవుంచి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఎటువంటి అనుమతులు, లైసెన్స్ లేకుండా సిలిండర్‌లను నిల్వవుంచి అధిక ధరలకు అమ్ముచునట్లు, అంతట వాటిని సీజ్ చేసి శ్రీ మంగ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ తాళ్ళూరు వారికి అప్పగించి, సిలిండర్‌లను అక్రమ నిల్వ, అధిక ధరలకు అమ్ముతున్నట్లు నిర్ధారించి పదార్తి కుమార్ రాజా పైన తగు చర్య నిమిత్తం కొరకు 6(ఏ) కేసును ఒంగోలు జాయింట్ కలెక్టర్ కోర్ట్‌లో నమోదు చేయుటకు నిర్ధారించారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com